హృదయమే ఓ మేఘమల్లె నిండెనే ప్రేమతో

ఈ క్షణం అది వాన జల్లై కురవని ప్రేమతో

ప్రాణం నిండా మౌనం నిండెనే మౌనం కాస్తా ప్రాణం తీసేనే

తియ్యని కలనే చప్పున చరిపే ఉప్పెన ఈ మౌనం

ఎగిరే ఎగిరే గువ్వ తనలో వర్షం వేగం ఏనాడూ దాచేయదు కదా

కదిలే కదిలే కాలం తనలో క్షణమో సెకను తనలోనే ఉంచేయదుగా

మనిషి మనసే ఓ సంకెల బయటపడవే ఏ వేళల

నాలో కురిసే ఈ వెన్నెల నీకే ఇప్పుడే చూపేదెలా

తియ్యని కలనే చప్పున చరిపే ఉప్పెన ఈ మౌనం

అలలే లేని సంద్రం లేదు..కలలే లేని కన్నులు లేవు

వెలుగే లేని సూర్యుడు లేడు..ప్రేమే లేని మనసెవరే

చెంప సోకిన కన్నీరులా బయట పడనే ఈ ప్రేమ

ఎలా ప్రేమే తెలిపే ఆ నిమిషమే మళ్లీ పుట్టే అవకాశమే

www.telugulyrics.org